ఆమె కోసమే
అనుక్షణం
తాపత్రయపడే అతనికి
దూరమవుతోందని
ఆమె ఎందుకనుకుంది?

శరత్ చంద్ర
కథ

# ఆడమనసు

ఆదివారం కోసం ఎంత ఆశగా ఎదురు చూస్తుంది దమయంతి. కనీసం వారానికి ఒక్కరోజైనా రవిచంద్ర సన్నిధిలో గడపాలని ఎంత తపన. కానీ ఈ తపనలో అర్ధభాగమైనా ఆయనలో వుండదేం..?

వైవాహిక జీవితం గురించి తనెన్ని కలలు కన్నది.

ఎందుకు నిలువునా కూలిపోయ్యాలా స్వప్న సౌధాలు?

రవిచంద్ర ఎంత అందగాడు!

ఉన్నతమైన ఉద్యోగం అని తనెంత పరవశించింది.

బంగ్లా—ఫోర్టికో—లాన్—కారిడార్‌లో కారు

ఇంట్లో టీవీ, ఫ్రిజ్, బ్యాంకులో అకౌంటు.

కేవలం ఇవేనా ఆడదానికి కావల్సింది.

క్షణంసేపైనా ఆలోచించరేం ఈ మగవాళ్ళు.

చలం అన్నట్టు ఆడదాన్ని ఊరగాయలా ఇంట్లోనే ఊరేసే మనస్తత్వం దేవుడు వీళ్ళకెందుకిస్తాడు.

పెళ్ళి జరిగిన కొత్తరోజులు గుర్తొచ్చాయి దమయంతికి.

అప్పుడు కారులేదు. బ్యాంకులో అకౌంటు లేదు.

కానీ ఇద్దరి గుండెల్నిండా ప్రేమా ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఆనందం ఉరకలేసేది.

రవిచంద్ర క్షణం కూడా దమయంతిని వదిలేవాడుకాదు.

ఇలాంటి ఆదివారమైతే మరీ దమయంతి అతడి దాటికి ఉక్కిరిబిక్కిరై "బాబూ



సోమవారం ఎప్పుడొస్తుందో ప్చ్. ఇంకా మూడుగంటలగ్గాని తెల్లారేలా లేదు'' అనేది.

రాత్రి రెండుగంటలవరకూ కూడా నిద్రపోనియ్యని రవిచంద్రని ఉడికిస్తూ—

''ఏయ్ నిన్నొదిలి క్షణం కూడా వుండలేనుపోవే'' అనేవాడు రవిచంద్ర మరింతగా దమయంతిని హత్తుకుంటూ.

''ఆ వొట్టిదేలే దూరంగా జరగండి. ఈ

మాట ఎంతమంది ఆడపిల్లలతో అని వుంటారో'' అనేది కోపం నటిస్తూ.

''ఏయ్ నోర్మూయ్ తంతాను. నేను ప్రవరాఖ్యుడ్ని తెలుసా''

''బాప్‌రే! నిజంగానా అయితే లెయ్యండి ... లెయ్యండి... లెయ్యండి నేనింకా మావారిని హత్తుకుపోతున్నాను'' అనేది

కొంటెగా.

ఒక్కోసారి రవిచంద్ర చిన్నపిల్లాడే అయ్యేవాడు ఆమె చేతిలో.

సూర్యకిరణాలు మీద పడుతున్నా దమయంతి లేచేదికాదు.

రవిచంద్ర గట్టిగా గిల్లిలేపితే.

''ప్చ్ నేనే లేవనుపొండి. నాకు వొళ్లు నెప్పులుగా వున్నాయి. నేను లేవలేనని'' మొండికేసేది.

రవిచంద్ర బతిమాలి లేపి కాఫీ ఇస్తే—

బద్ధకంగా వొళ్లు విరుచుకుంటూ—

అతడి బుగ్గపై మొట్టి

''మీరు మరీ బుజ్జిబాబవుతున్నారు చూడండి. మీరు చెయ్యాల్సినవన్నీ నాచేత చేయిస్తారు. ఇప్పుడు చూసారా. వొళ్ళెలా నెప్పులుగా వున్నాయో. ఈ వేళ నేవంట చెయ్యను పొండి. మీరే పెట్టాలి వండి'' అనేది అల్లరిగా.

అతడు కూడా ఆశ్లేషలో శృతి కలిపి—

''అలాగే పెడతాలేవోయ్ వొండి'' అని నిద్రకళ్ళతో వున్న దమయంతిని ఊపిరి ఆడకుండా చేసేవాడు.

''అయ్యో ఇంత పొద్దునే... మీకు మరీ...వేళాపాళా లేకుండా...'' కోపం నటిస్తూ అంటున్న దమయంతి గొంతులోని మాటలు ఈలోపే మూగబొయ్యేవి రవిచంద్ర అల్లరికి.

''మేడమ్ అయ్యగారు రాలేనని చెప్పమన్నారండీ''

స్మృతుల తెరనుంచి ప్రక్కకు వొచ్చింది దమయంతి.

డ్రైవర్—

వినయంగా చేతులు కట్టుకుని చెబుతున్నాడతను.

కారణం అడగలేదు దమయంతి.

తనకనవసరం ఏ కారణమైతేనేమీ.

ఎన్నిసార్లు విన్లేదు ఆ అర్థంలేని సంజాయిషీలు.

కోపపడాలో జాలిపడాలో నిర్ణయించుకోలేని స్థితి.

ఆదివారం—

వాస్తవంగా ఈరోజు ఒక్కక్షణం కూడా ఆఫీసువైపు వెళ్ళాల్సిన పనిగానీ కనీసం ఆలోచించాల్సిన అవసరంగానీ లేదు.

కానీ ఎందుకు జరుగుతుందిలా?

సంపాదన — అక్రమ సంపాదన.

ఎవరిక్కావాలి ఆ లక్షలు?

ఈ మాటే అడిగితే దమయంతి

బుగ్గపైన ఓ చిన్న చిటికవేసి

''ఎవరికోసం డియర్ ఇదంతా నా రాణికోసం రేపు రాబోయే బుల్లి రవిచంద్రుల కోసం'' అనేవాడు.

ఏరివాళ్లు ఎక్కడున్నారు.

పెళ్ళి జరిగి ఐదుసంవత్సరాలు గడుస్తోంది.

మొదటి మూడు సంవత్సరాలు పిల్లల్లేకుండా జాగ్రత్తపడ్డారు.

ఈ రెండేళ్లుగా ఎంత తపిస్తోంది. ఈ ఒంటరితనాన్ని తరిమెయ్యడానికి ఓ బోసినవ్వు కావాలని.

ప్చ్

భారంగా నిట్టూర్చింది దమయంతి.

బీరువావైపు చూసింది.

వందకుపైగా చీరలు. ఏ ఒక్కటి కూడా వెయ్యికి తక్కువలేదు.

దేవకన్యలా అలంకరించుకుని కూర్చునేది.

సాయంత్రం ఐదునుంచే రవిచంద్ర రాకకోసం.

అతడు ఏ అర్ధరాత్రో వచ్చి తలుపు తడితే విసురుగా తీసేది. అతడి కోసం చూసి చూసి అసహనంగా బెడ్‌మీద పొర్లినందుకు సాక్ష్యంగా చీర నలిగి కనిపించేది. మత్తు కళ్ళతో చిన్నగా నవ్వి—

"దమూ ఏదైనా పార్టీకి వెళ్ళావా" అని మత్తుగా వాలిపోయేవాడు. లాగి చెంపమీద ఒక్కటియ్యాలనిపించేది.

కొన్నిరోజులు పోట్లాట, మరికొన్ని రోజులు అలక.

"సారీ డియర్ నా కోసమిలా దేవకన్యలా తయారైవుంటావని అనుకోనుంటే ఐదింటికే వచ్చేసేవాడ్ని" అనేవాడు కాస్త లాలనగా.

"ఇదిగో అలా లయ చేయకండి. మీకు తెలుసు. తెలిసి కూడా రాలేరు" అనేది ఉక్రోషంగా అంతకంటే ఏం చెయ్యాలో తెలీక.

"ఏయ్ నిజమే. నాకు తెలుసు. ఏం చెయ్యను ముద్దూ ఆ కాంట్రాక్టర్స్ ఒక్కరాగాన వదలరు" అని అప్పటికి అల్లుకుపోయేవాడు.

కానీ ఆ అల్లికలో రెండుక్షణాల తపనతప్ప—

లాలిత్యం లాలన, అలరింపు వుండేవికావు. అలసిన శరీరంతో అతడు వాలిపోతే—

"ఏయ్ ఎందుకు చెప్పండి అంత శ్రమ పడతారు. ఎవరికోసమండీ అంత శ్రమ. మనకు వచ్చేది చాలదా. చూడండి మీ ముఖంలో అలసట" అని దిగులు కళ్ళతో చూసి రవిచంద్రని తల్లిలా దగ్గరకు తీసుకునేది.

మరోసారి బాధగా నిట్టూర్చి బీరువావైపు చూసింది దమయంతి.

ఎవరికోసం అలంకరించుకోవాలి!

ఎవరికోసం తపించాలి!

దమయంతి ఒంటరితనంతో వేగిపోతుం



## ముద్దు

"ఆ సునీత రెండు బుగ్గలమీద ముద్దుపెట్టుకున్నావట... ఎలా కుదిరింది గురూ" ఆశ్చర్యంగా అడిగాడు శ్రీధర్.

"వెరీ సింపుల్. ఆమె గాంధేయ వాది గంగాజీ మనుమరాలు. కుడిచెంపమీద ముద్దు పెట్టుకోగానే ఎండం చెంప చూపించింది అంతే... ప్చ్" చెప్పాడు శ్రీకాంత్.

—పొట్నీడి చక్రరావు (విశాఖపట్నం)

ది.

ఆ మాటకొస్తే ఆమెలాగా తపించే భార్యలు ఈ దేశంలో లెక్కలేనంతమంది.

దమయంతికి స్నేహితులు కూడా తక్కువే.

తక్కువ అనడంకంటే లేరంటేనే బావుంటుంది.

స్టేటస్ చూసి చేసే సాకాల్డ్ స్నేహితులంటే ఆమెకి ఎలర్జీ.

గుండెకు విలువలేని వాళ్ళ పెదవుల్లోంచి వచ్చే మాటలంటే ఆమెకి అసహ్యం.

ఈ ఒంటరితనం పారద్రోలడానికే ఉద్యోగం చేస్తానంది.

దరిదాపు ఇల్లు పీకి పందిరేసినంత పన్జేసాడు రవిచంద్ర.

''సర్లే నోర్ముయ్ వే ఉద్యోగమా సిక్లే అయినా నీకేం తక్కువ ఉద్యోగం చెయ్యడానికి'' కాస్త బాధగా అనేవాడు.

''ఎలాగండీ నాకు ఇంట్లో. అసలు గడవదు. మీరు పనివాళ్లనైనా మాన్పించరు. నాకు చెయ్యడానికి ఇక్కడేముంది. నాకూ టామీకి తేడా తెలీట్లేదు''

''ఏయ్ మొద్దూ నీకు బుర్ర వుందా అసలు. నీ చదువుకసలు ఏం ఉద్యోగం వస్తుందనుకున్నావు''

''ఏదో ఒకటి ఉబుసుపోక నేర్చుకున్న టైప్ సర్టిఫికెట్లున్నాయి''

''చాల్లే నోర్ముయ్. ఇంజనీర్ భార్య టైపిస్ట్ అంటే నవ్వుతారు.''

లాభంలేదు రవిచంద్రలోని ఫాల్స్ ప్రెస్టేజి వొప్పుకోదని తెలిపోయింది దమయంతికి.

అలాంటి అలాంటి వొంటరితనంలోనే చాకులా దూసుకువచ్చాడు అనుదీప్.

ఓ గోధూళివేళ..

తలారా స్నానం చేసి లాన్ లో కూర్చుని ''ఫెమీనా' మేగజైన్ తిరగేస్తోంది దమయంతి.

నమస్తే— నా పేరు అనుదీప్

ఎదురుగా నిల్చుని చేతులు జోడించి మల్లెపూవులా సుతారంగా నవ్వుతున్న అతడ్ని తత్తరపాటుతోచూసి—

''నమస్తే కూ.కూర్చోండి.. మీరు'' సందేహంగా ఆగింది. చురుకైన కళ్ళు, భుజానికి వేళాడుతున్న ఖాళీ సంచి, బెంగాలీ లాల్చి. మౌనంగా ఓ పుస్తకాన్ని సంచిలోంచి తీసి ఆమెకిచ్చాడు కూర్చుంటూ.

'కెరటాలహోరు' అట్టపైభాగంలోవున్న శీర్షిక అప్రయత్నంగా చదివింది దమయంతి.

కొన్ని లిప్తలు తర్వాత ఆ కళ్ళు కుంచెతో జీవం పోసుకున్న రాజీవ నేత్రాలను చూసాయి.

ఒక్క నిముషం ఒకే ఒక్క నిముషం ఆమె భృకుటి ముడిపడింది. మరుక్షణం ఆనందంతో, సంభ్రమంతో ఆమె పెదవులు విచ్చుకున్నాయి మొగలిపువ్వులా...

''ఇవి... ఇవి ఈ కళ్లు ఎవరివి'' గొణుగుతున్నట్లు అడిగింది.

''నా అంచనా తప్పుకాకుంటే ఆ అందమైన కళ్ళని రోజుకు ఓ పదిసార్లన్నా చూస్తుంటారు గుర్తుపట్టలేరా''

పెదవులు చిన్నగా బిగించి అతడి నవ్వు.

మరునిముషం అతడి ముఖంలోనవ్వు

మాయమైంది.

''మీరు మీరు నన్ను క్షమించాలి. మీకు తెలియకుండా మీ కళ్ళని చిత్రించే హక్కు నాకులేదు. కానీ ప్రకృతి అందాన్ని ఆరాధించే తపన, హక్కు నా గుండెకు, కుంచెకు వుందని భావిస్తున్నాను దమయంతిగారూ. కేవలం ఇంక రెండ్రోజుల్లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నాను. అంకితం కూడా మీకే ఇస్తున్నాను. అది నా కనీస ధర్మంగా భావిస్తున్నాను. మీరు నన్ను చూసారో లేదో తెలీదు. కానీ మిమ్మల్ని మీ కళ్ళని మాత్రం నేను కొన్ని వందలసార్లు చూసాను. చూసిన ప్రతిసారీ ఏదో తపన తపస్సై సంస్కారం కాదని తెలిసి కూడా నన్నిలా మీ కనులను గీయించింది. నాలోని చిత్రకారుడికి వూపిరి పోసింది. ఎన్నిసార్లు చూసినా,తిరిగి చూడాలనిపించే మీ కళ్లు నా గుండెకు 'కెరటాలహోరే' అయింది. అందుకే నా కవితాక్షరాలకి మీ కనులు ముఖచిత్రంగా సాక్షాత్కరించాయి. మీకు ఆవిష్కరణ తర్వాత పుస్తకాన్ని పంపాలనుకున్నాను. కానీ ఏదో తప్పు చేసానేమోనన్న భావం నన్నిలా నడిపించింది. మీరు... మీరు అంగీకరిస్తే ఆవిష్కరణ జరుగుతుంది.

మీ అంగీకారం లేకుంటే సరిగ్గా గంట తర్వాత రెండువేల కాపీలు బూడిదవుతాయి ... ఫర్వాలేదు చెప్పండి మీ నిర్ణయం.''

అలక్‌నందా ఝరిలా వున్నాయి అతడి మాటలు.

దమయంతి నిర్విణ్ణురాలై చూసింది.

ఎవరితను?

ఈ అర్థంకాని గుండెను పట్టేస్తున్న మెరుపేమిటి?

తన అక్షరాలకు తనే భావుకతతో ముఖచిత్రాన్ని సజీవత్వంతో అలరించిన ఆ వేలు చివర్లనుంచి జాలువారింది తన కనులా?

అతడిలో ఒక పికాసో, మరో లియోనార్డో కన్పిస్తుంటే అప్రతిభురాలై కొన్ని క్షణాలు మాటలు గుండెగడియను దాటిరాక




## విదేశీ పిచ్చి

కొందరికి విదేశాలమోజు విపరీతంగా ఉంటుంది. వారి బలహీనతను ఆధారంగా చేసుకొని వారిని మోసం చేసేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాటి ఓ ముఠాను ఆస్ట్రేలియా పోలీసులు కిందటి నెలలో పట్టుకొన్నారు. ఆస్ట్రేలియా పౌరుల్ని పెళ్ళి చేసుకొంటే... వారికి వెంటనే ఆ దేశ పౌరసత్వం లభిస్తుంది. మన దేశానికి చెందిన అనేకమంది సిక్కులు ఈ ముఠా వలలోపడి ఎంతో డబ్బును పోగొట్టుకొన్నట్లు తెలుస్తోంది! డబ్బుపోయి... శనిపట్టినట్లు ఇలా డబ్బు ఇచ్చినా ఏవో కాగితాలమీద సంతకం పెట్టారే తప్ప ... ఎవరూ ఆస్ట్రేలియా వెళ్ళే ఆ అదృష్టానికి నోచుకోలేదు. ఈలోపు ఆ ముఠా ఆటకట్టించారు ఆస్ట్రేలియా పోలీసులు – మరి విదేశీపిచ్చి ఉన్నవారంతా... బికేర్‌ఫుల్!!

—జూపిటర్

తిరిగి కవర్ పేజీని చూసింది.

అవే నేత్రాలు... తను తను కొన్ని వేలు... ఊహూ లక్షసార్లు యధాలాపంగా చూసుకున్న నేత్రాలు.

తన రవిచంద్ర పెదవులు అద్దిన నేత్రాలు...

చెలియలికట్ట దాటుకుని పురుకుతూ ఎగిరి పడుతున్న కెరటం చివర అలవోకగా పరుచుకున్న తన నేత్రాలు...

కృష్ణశాస్త్రి చేతిలో ఊర్వశి ఊపిరి పోసుకున్నట్లు.

ఎంత అద్భుత సంగమం?

కవర్ పేజీ తిప్పింది...

ఈ అక్షరాలకూ...

నా కుంచెకూ ఊపిరినిచ్చిన

ఓ మూర్తికి–

భక్తితో–

అంకితం.

అయిపోయింది దమయంతి గుండె అతడి 'కెరటాలహోరు'లో మౌనమయింది.

కొన్ని క్షణాల తర్వాత అతడడిగాడు.

"మీరు... అంగీకరించడంలేదా" చాలా దిగులుగా వుంది అతడి గొంతు. ఆమె పెదవులు సమాధానం ఇవ్వలేదు.

ఆమె కనులే "ఇంత శ్రమపడ్డాక నేనెలా కాదనగలను" అన్న సమాధానం ఇచ్చాయి.

"మీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలీట్లేదు"

ఆనందం ఉరకలేస్తూ గొంతుకు అడ్డు పడుతుంటే అతడి కనులచివర భాష్పం నర్తించినట్టనిపించింది దమయంతికి.

దరిదాపు ఎగురుతున్నట్టే వెళ్లాడతను.

ఒక మెరుపు మాయమైనట్టు అన్పించింది దమయంతికి.

గంటవరకూ అతడి మాటలూ కన్పించకుండా నవ్వే అతడి కళ్ళే గుర్తొచ్చాయి ఆమెకు.

తిరిగి.. ఏదో నిరాశ—శూన్యం.

ఆ రాత్రి నిద్ర పోబోతూవుంటే ఆమెకు ఓ విషయం గుర్తొచ్చి వెన్నుపై మిన్నాగు పాకినట్లు వళ్లు జలదరించింది ఆమెకి.

తను...తను ఇంకో పురుషుడి గురించి దరిదాపు గంటసేపు ఆలోచించింది ఓ గాడ్ ఎటువైపు తన ప్రస్థానం.

* * *

రవిచంద్రకు చెప్పాలనుకుంది.

కానీ అతడు భరించగలడా?

తన భార్య కళ్ళని మరో పురుషుడు అంత జాగ్రత్తగా పరిశీలించి గుండెలోతుల్లో ముద్రించుకుని కుంచెతో ప్రాణం పోసాడంటే ఈ మగవాడు భరించగలడా?

నో వద్దు అనుకుంది దమయంతి.

స్త్రీ మనసుకు శూన్యం కనిపించకూడదు.

ఒక దశలోనైతే ఆ శూన్యంనుంచి బయటకురావడం కోసమే తల్లి కావాలని తపిస్తుంది. తల్లి కావడమే జరిగితే బిడ్డ ఆలనాపాలనా దరిదాపు తను రక్తమాంసాలున్నమనిషన్నీ తనకూ కాల్చివేసే శారీరకవాంఛా సెదతీరాలని తపించే హృదయమూ వుందన్న స్పృహ నుంచి తాత్కాలికంగానైనా సరే దూరంగా వెళుతుంది.

తనని తాను మరచిపోవడమే ఆనందానికి అసలు స్థితి అనే రస్సెల్ మాటలు ఈ స్త్రీ

తల్లయినప్పుడే సాధ్యపడుతుందని అనుకుంటూ.

కానీ అలా శూన్యంగా కన్పించడం మొదలుపెడితే.

ఆమె మనసు తేనెపట్టు అవుతుంది. ప్రతి పురుగూ ఓ ఆలోచనే—

సరిగ్గా అదే జరిగింది దమయంతి విషయంలో.

ఆ రోజు డాబాపై బోరుగా వుంటే పచార్లు చేస్తోంది దమయంతి.

ఒక్క నిముషం ఆమె కాళ్లు ఆగిపోయాయి.

అనుదీప్!

సరిగ్గా పదిగజాల దూరంలోవున్న మరో అపార్ట్‌మెంట్ టెర్రస్ పైనుంచి తదేకంగా చూస్తున్నాడు. ఆమె కళ్ళు తనని పరామర్శించాలన్న ఉద్వేగంలో చిన్నగా చెయ్యి పైకెత్తాడు పలకరింపుగా.

ఎందుకో తెలీదుగానీ తనకి తెలియకుండానే ప్రతిగా దమయంతి చేతిని గాల్లోకి కొంచెం ఎత్తింది. నవ్విందో లేదో కాని సన్నమెరుపు.

ఆ తర్వాత ఆమె ఆ రాత్రి సరిగ్గా నిద్రపోలేదు.

తన చెయ్యిని కాల్చేసుకోవాలన్నంత కోపం, ఉక్రోషం కలిగాయి ఆమెకు.

ఆమె చాలా తర్కించుకుంది.

కేవలం స్నేహపూరితంగా చెయ్యిని గాల్లో వూపింది..

స్నేహం—

దానిలో తప్పేముంది. స్వచ్ఛతవుంటే?

ఈ ఒంటరితనాన్ని పారద్రోలడానికి మరో మనిషి పలకరింపుని చిరునవ్వును ఆశిస్తే పోయేదేముంది?

ఈ శరీరం— మనసు— ప్రేమా అన్నీ తన రవిచంద్రవి.

అతడితో కేవలం ఈ క్షణాలు బరువుగా వుండకుండా వుండడంకోసం మాత్రమే స్నేహం!!

లాభంలేదు—



స్త్రీ ఈ విధంగా తర్కించుకోవడం మొదలెడితే ఆమెని ఆపడం ఎవరి తరమూ కాదు.

కాబట్టి ధనవ్యామోహంలో పడి కొట్టుకుంటున్న ఓ పురుషులారా నీ వంశాన్ని నిలిపే స్త్రీలో గూడుకట్టుకుంటున్న నిరాశ, శూన్యాన్ని ఏనాడైనా గమనించారా!?

ఆ తర్వాత చాలా విషయాలు చాలా మామూలుగా జరిగాయి.

ఇప్పుడు అనుదీప్‌తో కనీసం రెండుగంటలన్నా కబుర్లు దొర్లుతాయి దమయంతికి.

రవిచంద్ర స్వేచ్ఛాపిపాసో లేదో తెలీదు కానీ అనుదీప్‌తో దమయంతికి మెంటల్ టచ్,చొరవ రోజురోజుకూ పెరుగుతుందన్న విషయం అతడికి తెలియదు.

ఎన్ని కబుర్లు?

ఒకటేమిటి రవిశంకర్ సితార్‌నుంచి రవిశాస్త్రి క్రికెట్‌వరకూ—

చలం సాహిత్యం నుంచి ఎన్టీఆర్ రాజకీయాలవరకూ వాళ్లు మాట్లాడుకునే వాళ్లు.

ఓసాయంత్రం—

చిత్రంగా అనుదీప్ స్నేహానికి గ్రహణం మొదలైంది.

"దమయంతి నిన్న నా జోస్యంఫలించిందని మా బాస్ నాకు ఇంక్రిమెంట్ ఇచ్చారు తెలుసా?"

"అనూ నీకు జోస్యం వచ్చా" మెరిసే కళ్ళతో అంది దమయంతి.

అతడికి కావలసింది ఆ మెరుపే.

"బాప్‌రే నీకు తెలియదా అప్పుడెప్పుడో చెప్పినట్లు గుర్తు సర్లే నీకు ఇంకొన్ని రోజుల్లో జరిగే విశేషాలు చెప్పనా. నీకు చక్రాలెన్ని?"

"అంటే"

కుర్చీ మీదనే జరిగి ఆమె చేతిని తీసుకున్నాడు.

ఎందుకో కాదనలేకపోయింది దమయంతి.

క్షణాలు గడుస్తున్నాయి.

"చెప్పవే " అంది కాస్త చిరుకోపంగా—

"ఏం చెప్పను. మాటలు గుండెలోనే మూగబొయ్యాయిలావుంది దమయంతీ. ఆడపిల్ల చెయ్యి ఇంత సుతారంగా, లావణ్యంగా వుంటుందని నేను ఇంతకాలం ఎందుకు తెలుసుకోలేకపొయ్యానని చింతిస్తున్నాను"

"పొగడ్తలు చాల్లే చెప్పు" అంది కాస్త సిగ్గుగా

"ఉహూ నా వల్లకాదు. ఈ పెదవులకు తెలుసేమో అడుగుతాను"

ఏది ఎలా జరిగిందో తెలియదు కానీ నీలి ఆకాశంలోంచి ఓ విద్యుల్లత భూమికి జారినట్లు—

అతడి పెదవులు ఆమె చేతిని వెచ్చగా స్పర్శించాయి—

"ఏయ్ ఏమిటి .. ఏమిటిది అనుదీప్"

అది గొంతులోంచి వచ్చిన కేకో ఏడుపో తెలీదు. బహుశా మిశ్రమమై వచ్చిన ధ్వనికాబోలు—

రెండు క్షణాల తర్వాత—

"సారీ దమయంతీ" అని వెళ్ళిపోయాడు అనుదీప్!

అలాగే 'లాన్లో' కూర్చుని రెండు చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది దమయంతి.

ఏమిటి...ఏమిటి మగ—ఆడ మధ్య ఇంత కంటే సంబంధాలు వుండవా?

అయినా తనంత బలహీనురాలెందుకయ్యింది?

అతడు తన చేతిని స్పర్శించినప్పుడు ఏమిటి ఆ విద్యుద్ఘాతం—

పరాయి స్త్రీని అంత నిర్లజ్జగా పొగుడుతున్నప్పుడు—

తనేదో తన వస్తువైనట్టు అంత అధికారికంగా తన పెదవులతో ఈ చేతిని స్పర్శించినప్పుడు తనెందుకు దవడ పగలగొట్టలేకపోయింది?

గంట తర్వాత ఆమెలోని కోపమంతా కరిగిపోయింది.

తన చర్యకు సిగ్గుతో కుంచించుకుపోయి దిగాలుగా వెళుతున్న అనుదీప్ గుర్తొచ్చి ఆ స్త్రీ హృదయం ఆదోళంటి జాలితో నిండిపోయింది.

అతడి చొరవకు తనే కారణం కావచ్చు.

బాధతో, వేదనతో గుండె రగిలిపోగా— "అనుదీప్—అనుదీప్" అనుకుంది మూగగా.

* * *

"దమయంతి మీరా" ఆశ్చర్యంతో తెల్లబోయాడు అనుదీప్.

"నన్ను క్షమించు అనూ నీ మనసుని గాయపరిచాను. నీకు సారీ చెప్పాలని వచ్చాను"

మెల్లగా తలొంచుకుని అంది.

"మీరు మీరు నువ్వు అంత దీనంగా మాట్లాడుతుంటే నా గుండె ముక్కలవుతుంది దమయంతీ. వీల్లేదు. ఆ అందమైన కళ్లు నవ్వాలి. ఆ నవ్వుని చూసి నా మనసు పులకరించాలి అంతే"

దరిదాపు అతడు ఆమె ఊపిరి తగులుతున్నంత దగ్గరగా వచ్చాడు.

జాలితో వున్న ఆమె కళ్ళు ఎత్తి అనుదీప్‌ని చూసింది.



### కెప్టెన్

ఘోర పరాజయం పొంది తిరిగివచ్చిన భారత క్రికెట్ జట్టు కెప్టెన్ ఎవరికీ మొహం చూపించలేక ఇంట్లోనే కూర్చున్నాడు.

"ఎన్నాళ్ళిలా ఇంట్లో కూర్చుంటారు... అలా బయటికి వెళ్ళడానికి సిగ్గుగా ఉంటే... నా చీర కట్టుకొని వెళ్ళండి ఎవరూ గుర్తుపట్టరు" అంది భార్య

చీర కట్టుకుని బయటకి వెళ్ళాడు కెప్టెన్. అయినా అతన్ని ఒకమ్మాయి గుర్తుపట్టనే పట్టింది. దగ్గరికొచ్చి—

"మీరు భారత క్రికెట్ కెప్టెన్ కదూ" అని అడిగింది.

"అవును. మీరెలా గుర్తుపట్టారు"

"నేనే...మీ వైస్ కెప్టెన్‌ని" గుసగుసగా అన్నాడు చీరలోఉన్న వైస్ కెప్టెన్.

ఎస్.మదన్‌మోహన్ (ఆలేరు)

అతడి కళ్ళనిండా కన్నీళ్లు.

''అనూ అనుదీప్ ఏమిటా కన్నీళ్లు''

''ఒక్క ఏడుపుకాదు దమయంతీ నన్ను నేను చంపుకోవాలి''

''అనూ ఏమిటా మాటలు''

''అవును దమయంతీ. నీలాంటి స్త్రీ మూర్తి కన్నీళ్ళకు బాధకు కారణమైనందుకు నన్ను నేను ముక్కలు చేసుకున్నా పాపంలేదు దమయంతీ''

పసిపిల్లాడిలా ఏడుస్తున్న అతడ్ని అప్రయత్నంగా దగ్గరకు తీసుకుంది దమయంతి. ఆర్తిగా ఆమె గుండెలపై తలవాల్చిన అతడు. ప్రజ్వలించే కోరికతో ఆమెను స్పర్శిస్తుంటే

చెర్నకోలుతో ఎవరో వీపుపై 'చెళ్'మని పించినట్టు—

''వద్దు వద్దు''అని పెద్దగా కేకలేసింది.

''దమయంతీ దమయంతీ''

గాఢసుషుప్తిలోకి జారుకున్న రవిచంద్ర దరిదాపు పొదివి పట్టుకుని దగ్గరకు తీసుకుని

''దమూ ఏయ్ ఏమైంది'' అడిగాడతను ఆందోళనగా.

జరిగిందంతా ఓ కలన్న వాస్తవంలోకి రాగానే.


వణుకుతున్న శరీరంతో రవిచంద్రను హత్తుకుని ఏడ్చేస్తూ—

''ఏమండీ నేను వంటరిదాన్నవుతున్నానండీ. ఏవో పీడకలలు నన్ను వేధిస్తున్నాయి. ఏయ్ మీరు.. మీరు మీ తోడు కావాలి. నాకు నా పాత రవిచంద్రగా నాక్కావాలి మీరు మీ లక్షలు నాకొద్దు''

మాటలు మరి పెగలక అతడి గుండెలపై తలవాల్చి—

ఏడ్చేస్తోంది దమయంతి.

*



డిజైన్: కె.కృష్ణకుమారి (ఖమ్మం)